# దేవునితో నా దైనిక నడక

# 11

## ఇతర యోచనలు (1)

### పాపము

దైనిక నడత దేవునితో పని చేయడం, దేవుని మీద ఆనుకొనడం, దేవుని గూర్చిన జ్ఞానం కలిగియుండడం, దేవునికి లోబడడం, దేవుని మహిమపరచడమనై ఉంది. ఇలా చేయకుండ మనలను ఆటంకపరచునది ఏది? పాపమే నేరం చేసింది. తక్కిన తప్పులన్నీ పాపము యొక్క గురుతులైయున్నాయి. పాపము దేవునికి విరోధమైనది, ఆయన ప్రేమకు వ్యతిరేకమైనది, ఆయన చట్టానికి విరోధమైనది. దేవుడు పాపాన్ని ద్వేషిస్తాడు. నిజమైన భక్తికి సూచన పాపమును గూర్చిన గాఢమైన ఎరుకయై ఉంది. యేసు పాపులను రక్షింప వచ్చాడు. మన పాపములు దేవుని మననుండి వేరుచేస్తుంది. పాపములో ఉన్న జనులు మృతులే (ఎఫెసీ. 2:1). మృతులకు చికిత్స అవసరముండదు; వారికి జీవం కావాలి. క్రైస్తవ్యము సువార్తయైయుంది (అది ఫిలాసఫీకంటె భిన్నమైనది). క్రైస్తవ్యం మాత్రమే మన నిజమైన సమస్యను – పాపమును నిర్వహిస్తుంది! పాపము నూటికి నూరుపాళ్ల శిక్షార్హమైనది. ప్రభువైన యేసు నూటికి నూరుపాళ్ల రక్షకుడైయున్నాడు. “లోకంతో తప్పేముంది?” అని లండన్ టైమ్స్ యొక్క విలేఖరి ప్రచురించిన ఎడిటోరియల్ ముగింపుకు జి. కె. చెస్టర్‌టన్ యిలా జవాబిచ్చాడు:

> ప్రియమైన ఎడిటర్:
> లోకంతో తప్పేముంది? నేనే,
> విశ్వాసనీయమైన నీ.
> జి. కె. చెస్టర్‌టన్.[1]

పాపానికి చికిత్స పనికిరాదు. సైకాలజీ ఆత్మ, పాపము, లేక రక్షణ అనేవాటిని గూర్చి మాటలాడలేదు. నేడు పాపము “లేదు.” బైబిలు ఉపదేశంలా నేడు ప్రజలను బాధించేది ఏదీలేదు. పాపాన్ని ఖండించడమే నేటి పాపం. “అయితే నేను మంచి వ్యక్తిని, నాజూకైన పడుచువాడను” అని మనం వింటూ ఉంటాం. లేదు! నీవు పాపివి; నీవు మారుమనస్సు పొందవలసినదే.

సంఘ ప్రకటన పత్రికలో పంపిణీ చేయబడిన ఈ సంక్షేప వర్ణనకు డేవిడ్ ఫెడ్స్‌కు మనం రుణపడియున్నాం:

పాపము యొక్క మూడు “డి”లు (ఆంగ్లంలో)

(1) పాపము రుణమైయున్నది (మత్తయి 6:12-15).
(2) పాపము మనలను ఎడముగా చేస్తుంది (యెషయా 59:1, 2; రోమా 3:10, 23).

(3) పాపము మనలను మృతులని ప్రకటిస్తుంది (ఎఫెసీ. 2:1).

రక్షణ యొక్క మూడు ఆర్స్ (ఆంగ్లంలో)

(1) యేసు మనలను విమోచించాడు (ఎఫెసీ. 2:13-15).
(2) యేసు మనలను సమాధానపరచాడు (ఎఫెసీ. 2:16; 2 కొరింథీ. 5:17-21).
(3) యేసు మనలను తిరిగి పుట్టించాడు (యోహాను 3:3, 5, 7; 2 కొరింథీ. 5:17; 1 పేతురు 1:18-25).

పాపంచేత దేవుడు మనకంటె ఎక్కువగా తరిమి కొట్టబడ్డాడు. పాపాన్ని మనం కొలత వేసే ప్రమాణం దేవుడు సమాజమో, వ్యక్తియో కాదు. పాపంలో ఉన్న అత్యధికమైన చెడుగు అది దేవునికి విరోధమైయుండడమే. ప్రతి పాపమూ దురాశకు ఫలితమై యుంటుంది (యాకోబు 1:12-15), అంటే, ఒకని హృదయములో ఏది పోతుందో అదే. అయితే దేవుడు చేసే పనియంతా పాపులతోనే అని గుర్తుంచుకో. "ఎక్కువ పాపం" చేయకుండడంతో మనలో ఎక్కువ మంది సంతృప్తి చెందుతారు. పాపం చేయకుండాలని యోహాను కోరాడు (1 యోహాను 2:1, 2). నేను ఎక్కువ కాలం బ్రదికేకొలది, పరలోకం నిజంగా ఎంతో ఎక్కువగా న్యాయై ఉంటుంది. అద్భుతమైన ఆ స్థలములో పాపము ఉండనేరదు!

## కృతజ్ఞత మరియు సంతుష్టి

అణకువ యొక్క తల్లి కృతజ్ఞత. దినమంతా ప్రార్థించుకొంటూ వెళ్లు. నీ దినమంతటిలో స్తుతించుకొంటూ వెళ్లు. నీ దీవెనలను లెక్కించుకో. శ్వాస క్రియకు, జీవించడానికి, అనుభవించడానికి దేవునినుండి మనకు "లెక్కలేనన్ని" దీవెనలు వస్తాయి. దేవుని ఎరగడం దేవుని స్తుతించడమే. దేవుని ఆరాధించడం ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకొనడమే. కృతజ్ఞత కలిగియుండడం అనేది విశ్వంలోని రాయని చట్టమైయుంది. అనుదినం దేవుని స్తుతియించు. వరుసనే 21 రోజులు ఏది చేసినా అది అలవాటుగా మార్చబడుతుంది. కృతజ్ఞత కలిగియుండడం నీ అలవాటుగా, నీ స్వభావంగా చేసికో. ఏమి సంభవించినా సరే కృతజ్ఞత కలిగియుండు (1 థెస్స. 5:18). దేవుడు మనవద్దనుండి ఏమి కోరుతున్నాడు? "నీకు మందనములు" అని మనవలన ఆయన వినగోరుతున్నాడు. అంతకంటె భిక్షగాండ్రు యింకేమని చెప్పగలరు?

దైనిక నడక దేవుని ప్రసన్నతలో సంపూర్ణంగాను ఆనందంగాను జీవించవలసి ఉంది. మనం సంతుష్టి చెందలేకపోతాం అయితే పౌలు సంతుష్టి చెందాడు. మంచి దినాల్లోను చెడ్డ దినాల్లోను అతడు సంతుష్టి చెంద నేర్చుకున్నాడు (ఫిలిప్పీ. 4:11-13). నా అనుభవంలో ధన వృద్ధికంటె, ప్రతికూలమైన స్థితిని నేను చేపట్టగలిగియున్నాను. కొద్దిమంది మాత్రమే విజయం, డబ్బు, మరియు అధికారం అనేవాటిని సరిగా చేపట్టగలరు. ఒక పేద స్నేహితుడు త్వరలో ధనవంతుడయ్యాడు. అతడు తన జీవిత విధానాన్ని మార్పు చేసికొనడం మాత్రమే గాక, అతడు తన స్వభావాన్ని కూడా నాశనం చేసికొన్నాడు. "నీవు పేదవాడిగా నున్నప్పుడే నేను నిన్ను బాగా యిష్టపడ్డాను" అని నేను అతనికి కన్నీటితో చెప్పాను. సంతుష్టి అనేది మనం ఎవరం, ఎవరివారం అని తెలుపుతోంది, మనకు ఏముందని కాదు. సంతుష్టి అనేది ఉండడం, కలిగియుండడం కాదు.

# హెచ్+ఎస్ = ఓఎస్ (2)

## (యాకోబు 4:6-10)

"క్రీస్తునందలి భయముతో ఒకనికొకడు లోబడియుండుడి. స్త్రీలారా, ప్రభువునకువలె మీ సొంత పురుషులకు లోబడియుండుడి" (ఎఫెసీ. 5:21, 22).

ఒక క్రైస్తవుని నడక పలుకు కలిసిపోవాలి. 1998లో యూటా, సాల్ట్ లేక్ సిటీలో దక్షిణ బాప్టిస్టువారు తమ జాతీయ కన్వెన్షన్ జరుపుకున్నారు. వారు ప్రత్యేకమయ్యింది ఏదైనా చేశారా? (1) వారు "తలుపులు తట్టారు"! సాల్ట్ లేక్ సిటి మార్మోములకు పుట్టిన యిల్లు, తలుపులు తట్టడంలో పేరుమోసినవారు! ఈసారి, వారి తలుపులు తట్టబడ్డాయి! వారు దిగ్భ్రమచెందారు. ఇది ఒక తమాషాయైన భాగం. దీనికంటె యింకా ఎక్కువ ఉంది: దక్షిణ బాప్టిస్టువారు తమ బైబిల్లు తెరిచి "లోబడడాన్ని" చదివి ప్రసంగించ తెగించారు. లిబరల్ వార్తా సంస్థలు వెర్రెక్కిపోయాయ్. అది లోకాంతం అయినట్టు నీవు తలంచేవాడవే! దక్షిణ బాప్టిస్టువారు "వేదికనుండి బుసకొట్టి వేయబడ్డారు." వారు హేళన చేయబడ్డారు, మాటలతో సిలువవేయబడ్డారు. సామరస్యాన్ని ప్రోత్సహించేవారు అత్యధికంగా సామరస్యాన్ని కోల్పోయారు. లోబడడమా! అది చాల చిన్న పదం. అది చెప్పబడినప్పుడు వచ్చిన ప్రతిచర్య ఏమి? తిరస్కారం, ప్రతిఘటన, నీ ముఖం యెదుట విసరబడిన పిడికిళ్లు! ఆ మాట అంటేనే యుద్ధం రగులుకొంది! ఆ పదం అర్థ సహితమైనదేనా? అవును! అది బైబిలు పదమేనా? అవును!

అన్నిటికంటె ఎక్కువగా, నిర్దోషమైన ఈ చిన్న పదం మన సమాజము యొక్క స్వార్థపరత్వాన్ని ప్రత్యక్షపరచుతోంది. ఇది మతస్థుల మధ్యను, మత వ్యతిరేకుల మధ్యను నిజమైయుంది. అణకువకు హృదయంలో ప్రేమతోకూడిన స్థానముంది. లోబడడం అనేది మన రక్తాన్ని శీతలం చేస్తుంది. లోబడడం "రాజకీయంగా (కరక్ట్) సరియైనది కాదు." మనం అణకువ అంటే యిష్టపడతాం. ఏదియేలాగున్నా, అణకువమీద బహుగా అమ్ముడుపోయే పుస్తకం ఏదీ రాలేదు. లోబడడం మీద నేను ఎన్నడు ఒక పుస్తకాన్ని చూడలేదు. మన వరుసలో యిది మూడవ పాఠమై యుండవలసి ఉంది, కాని "లోబడడం" అనే మాట వచ్చేటప్పటికి వినడంగాని చదవడంగాని మానివేయబడవచ్చు! నీవు దీన్ని ఆలోచించడానికి ఎదిగినవాడవని నేను తలంచుతున్నా. అణకువ అనేది సాధనమేగాని అంతం కాదు. లోబడడానికి నీవు అణచబడ్డావు. అణకువ, లోబడడం అనేవి దాసులను రూపొందిస్తాయి! సామ్యేల్ విల్‌బర్ ఫోర్స్ యిలా అన్నాడు: "క్రైస్తవ్యం ఈ మాటల్లోనికి కుదింపబడవచ్చు: సమ్మతించు, లోబడు, అప్పగించు, పంపు, లేక అందించు."[2] అప్పగించుకొనడం యొక్క విలువను అందరు గ్రహిస్తారు; కాని అప్పగించుకొనక ముందు ఒకడు లోబడవలసియుంది! నీవు లోబడడాన్ని తిరస్కరించినట్లయితే, అప్పగించు కొనడాన్ని నీవు నాశనం చేస్తావ్. మన "ప్రజల సమస్య" లోబడే సమస్య. జీవితంలో ప్రాముఖ్యమైన పాఠం లోబడడం. ఆరాధన అంటే లోబడడమే

## లోబడి ఉండడం మరియు దేవత్వం

నరుడు దేవుని స్వరూపమందు చేయబడ్డాడు (ఆది. 1:26, 27). మనం దేవునివలెను, క్రీస్తువలెను ఉండవలసినవారమైయున్నాం. బైబిలు "దేవత్వాన్ని" బయలుపరచుతోంది. తండ్రియైన దేవుడు; కుమారుడైన దేవుడు; పరిశుద్ధాత్మ దేవుడు. వారు సమానంగా దేవత్వం కలిగినవారు. లోబడడం అనేది హెచ్చు స్థాయిలో ఉందు, తక్కువ స్థాయిలో ఉందు అనేదానికి సంబంధం లేదు. అయినా దేవత్వం వ్యత్యాసమైన పాత్రల అంతస్థులను కనుపరచుతుంది. దేవత్వానికి మూలపదం లోబడడం, దేవత్వం యొక్క ఏకత్వం వలెనే మన ఏకత్వం కూడా ఉండాలని ప్రభువైన యేసు ప్రార్థించాడు (యోహాను 17:20–24). మనం ఐక్యతలో తప్పిపోతాం ఎందుకంటె లోబడుటకు మనం తిరస్కరిస్తాం. లోబడడం లేని ఐక్యత వట్టి బూటకం. అసలు దేవత్వం యొక్క స్వభావమే లోబడడం. లోబడడం అనేది ముఖ్యమైన బైబిలు సూత్రమైయుంది.

కుమారుడు లోబడ్డాడు. "క్రీస్తుకు శిరస్సు దేవుడు." కుమారుడు తండ్రికి లోబడియున్నాడు! సమానుల మధ్య లోబరచుకొనడం ఉంది. కుమారుడు తండ్రి చిత్తాన్ని జరిగించడానికి వచ్చాడు. కుమారుడు చెమట గొప్ప రక్త బిందువులవలె కారునంతగా తోటలో ప్రార్థించుతూ, "నీ చిత్తము సిద్ధించును గాక" అని అంటాడు (మత్తయి 26:39బి). తాను మహిమపరచబడక ముందు యేసు లోబడవలసి వచ్చింది (ఫిలిప్పీ. 2:5–11). క్రీస్తు సిలువ ఎన్నటెన్నటికి నిలిచియున్న గొప్ప ప్రదర్శనయైయుంది. ప్రభువైన యేసుకు తన సిలువ ఉంది; నాకు ఒక సిలువ ఉంది. ఆయన దానిని భరించవలసియుంది, నేను నా దానిని భరించవలసియుంది. పౌలు ఈ సంపూర్ణమైన శాశ్వతమైన ప్రతిపాదనను చేశాడు: "ప్రతి పురుషునికి శిరస్సు క్రీస్తనియు, స్త్రీకి శిరస్సు పురుషుడనియు, క్రీస్తునకు శిరస్సు దేవుడనియు మీరు తెలిసికొనవలెనని కోరుచున్నాను" (1 కొరింథీ. 11:3). దీనిని మనం అంగీకరించి తీరాలి.

**ఆత్మయు** లోబడ్డాడు. దేవత్వంలోని వ్యక్తిగా "తెర చాటున పని చేసినట్టు," ఆయన పాత్ర "పేరు తెలియబడనిది" యన్నట్టే ఉంటుంది. ప్రభువైన యేసు **ఆత్మను** మన కొరకు "పంపాడు" (యోహాను 14:16, 26; 16:7–15). ప్రభువైన యేసు తన అపొస్తలులకు యిచ్చిన వాగ్దానాలన్నీ **ఆత్మయందు** నెరవేర్చబడ్డాయి. **ఆత్మ** యొక్క పాత్ర కుమారుని ఘనపరచడం. తనమీద దృష్టి కేంద్రీకరింపజేసికొన్నప్పుడు, ఆయన తప్పిపోతాడు. ఆత్మను గూర్చి చేయబడుతున్న రాద్ధాంతాన్ని చూచి ఆయన వ్యాకులపడతాడు. కుమారుని మీదనుండి తొలిగించి **ఆత్మమీద** కేంద్రీకరింపజేసే ఏ సిద్ధాంతమైనా దూషణగా ఉంటుంది.

తండ్రి అప్పగించాడు. పరలోకమందును భూమిమీదను సర్వాధికారాన్ని తండ్రి తన కుమారునికి అప్పగించాడు (మత్తయి 28:18). సమస్తముపైని సంఘమునకు యేసును శిరస్సుగా తండ్రి నియమించాడు (ఎఫెసీ. 1:19–23). తండ్రి కుడిపార్శ్వమున ఉండి కుమారుడు ఏలుబడి చేస్తున్నాడు (హెబ్రీ. 1:3; 1 పేతురు 3:22; అపొ. 2:34–36; హెబ్రీ. 12:2; కొలస్సీ. 3:1). భూ సంబంధమైన మాటల్లో చెప్పాలంటే, తండ్రి "తన పనికి తన కుమారుని అప్పగించాడు." మరణం నశించిన తరువాత కుమారుడు రాజ్యాన్ని తిరిగి అప్పగిస్తాడు (1 కొరింథీ. 15:24–26). "రాజ్యమనేది" లోబడడాన్ని అధికార పూర్వకంగా కోరుతుంది. దేవత్వం లోబడి ఉండటంలో ఉనికి కలిగియుంది.

## లోబడడం మరియు జీవితం

జీవితానికి ముఖ్యాంశం లోబడి ఉండటమే! (1) మనమందరం ఏదో ఒకదానికి లోబడియుంటాం. మనకు అది తెలియకపోవచ్చు; దాన్ని అంగీకరించడానికి మనం నిరాకరింపవచ్చు. మనుష్యులను వారి కాళ్లమీద నిలబెట్టాలంటే, వారిని తమ మోకాళ్లమీద నిలబెట్టాలి. "దేవునికి లోబడియుండుడి" అని యాకోబు అంటున్నాడు (యాకోబు 4:7). తన యజమానుని కోరుకునే స్వాతంత్ర్యం నరునికి యివ్వబడింది. మనం దేవునిగాని అపవాదినిగాని, అహమునుగాని, క్రీస్తునుగాని కోరుకోవచ్చు. మనం కోరుకునే దానికి పర్యవసానాలు ఉంటాయి – దీవెనలు గాని శాపాలు గాని. డ్రగ్గు ఎక్కువ మోతాదులో వేసికొన్నందున ఒక గొప్పవాడు చస్తే మనం దిగ్భ్రమచెందుతాం. అది సంభవించింది ఎందుకంటే అతడు డ్రగ్గుకు తన్ను లోబరచుకున్నాడు. మనం డబ్బుకు, సెక్స్‌కు, గర్వానికి, పనికి, ప్రియ కార్యానికి బుద్ధిహీనతకు లేకుంటే నీతికి మనలను మనమే లోబరచుకోవచ్చు. మనలను లోబరచుకొనడం విడుదల ప్రసాదించవచ్చు లేదా బానిసగా చేయవచ్చు. లోబడడం జ్ఞానమైయుండవచ్చు, బుద్ధిహీనతయైయుండవచ్చు.

(2) ఒకదానికి నిన్ను నీవు లోబరచుకున్నట్టయితే, మిగిలినవాటిని నీవు నిరాకరిస్తావు. నీవు ఒంటరిగా ఉండగోరుకుంటే, నీవు పెండ్లి చేసికొనే వీలుండదు. నీవు వివాహానికి లోబరచుకుంటే, ఒంటరిగా ఉండ వీలుపడదు. యౌవనస్థులు లోబరచుకొనవలసిన చట్టం ఏమీ లేనందున బలత్కారం జరుగుతూ ఉంటుంది. ఎవనికో దేనికో తన్ను తాను లోబరచుకునేవరకు ఎవడును తృప్తిపడినవాడు కాడు. ఇది "రాజకీయంగా సరిగాక పోవచ్చు" గాని బైబిలు ప్రకారం సరిపోయినదైయుంటుంది. లోబడడంకంటె మరి ఏవిధమైన ప్రత్యుత్తరం ప్రభువైన యేసునకు తగినదైయుండదు. అక్షరార్థంగా ఏ మనుష్యుడు స్వతంత్రుడు కాడు.

(3) సమాజం లోబడడాన్ని కోరుతుంది. నీవు ఎడమ వైపున ఎందుకు కారు నడుపుతూ ఉంటావ్, ఎర్ర లైట్ సిగ్నల్ వచ్చినప్పుడు ఎందుకు ఆగతావు? సమాజానికి హక్కులున్నాయి. సమాజపు హక్కులు వ్యక్తుల హక్కులను రద్దు చేస్తాయి. మన బలత్కారాన్ని యిది వివరిస్తుంది. సమాజం ఓడ బ్రద్దలయ్యేలా వ్యక్తిగతమైన హక్కులను మనం పెంచాం. ఆటగాళ్లు జట్టుకు, కోచ్‌కి, ఆటలకు లోబరచుకోవాలి. కొన్నిసార్లు బహుముఖ చాతుర్యంగల ఆటగాళ్లు తప్పిపోవడం చూచినప్పుడు మన హృదయం పగిలిపోతుంది – ఎందుకంటె వారు ఒక జట్టుగా ఆడలేకపోతారు. గొప్ప ఆటగాళ్లు జట్టు ఆటగాళ్లు.

ఇందువలన "యిజంస్" తప్పును హానికరమైనవియునైయున్నాయి. మితిలేని సైనిక ఉన్మాదం తప్పు. స్త్రీ జాతికి సంబంధమైన ఉన్మాదము తప్పు. తీవ్ర వాదపు స్త్రీ ఉన్మాదులు (feminists) దేవుని, పురుషుని, మతాన్ని, స్త్రీని, వివాహాన్ని, పిల్లలను ద్వేషిస్తారు. వారి కోపం భయంకరంగా ఉంటుంది. వారు చెప్పుకున్న విడుదల వారిని బానిసలనుగా చేసింది. దేవుడు స్త్రీకిచ్చిన మహా గొప్ప దీవెన తల్లియై ఉండగలగడం, అయినా స్త్రీలు దానికి లోబరచుకొనవలసి యుంటుంది. ఫెమినిష్టుని స్త్రీగా ఉండడంలోని ఆనందాన్ని పోగొట్టుకున్నారు. ప్రశస్తమైన నా తల్లి ఒక ఫెమినిష్టు కానందుకు నేను ధన్యుడనైయున్నాను.

(4) సర్వమానవ సమానత్వం పనిచేయదు! ఇది మనమందరం సమానంగా అధికారులమై

యున్నామనేది. ఇల్లు నడపడంలో తమ తల్లిదండ్రులతో సమానమై యుండరాదు. “ఒక వంటగది యిద్దరు వంటవాళ్లు స్వాధీనంలో ఉండకూడదు” వారు నేర్పించబడాలి. ఒకవేళ యిద్దరు ఒక గుర్రంమీద కూర్చున్నా ఒకడు ముందు మరొకడు వెనుక కూర్చోవాలి. దాని కళ్లెం ఒకని స్వాధీనంలోనే ఉంటుంది! ఆదినుండి ఎవరో ఒక్కరు బాధ్యులైయుండాలని దేవుడు నియమించాడు. జీవితం యొక్క ప్రాథమిక చట్టం బాధ్యతయైయుంది. విమాన యానంలో “పైలెట్ అధికారంలో” ఉంటాడు. అతడు బాధ్యుడు. అతని అదుపులో అది ఉంటుంది. విమానపు సొంతగాడును టిక్కెట్టు కొన్నవారును దాన్ని అతనికి అప్పగించారు. ఎయిర్‌పోర్స్ విమానంలో ప్రసిడెంట్ పయనిస్తాడు. అతడు విమానం ఎక్కిన తరువాత, ఆ ప్రయాణానికి సంబంధించిన విధానంలో అతడు పైలెట్‌కు తన్ను తాను లోబరచుకుంటాడు. నాయకులు అధికారపు అప్పగింత చేయాలి, అలా వారు చేసినప్పుడు, వారు దానికి లోబడాలి! లోబడడం నాయకత్వానికి కీలకమైయుంది. “అధికార బాధ్యతలను అప్పగించనివాడు తాను దేనిలో అధికారం చెలాయించగలడో దానికే పరిమితుడౌతాడు.” లోబడడం అనేది యిష్ట పూర్వకమయ్యింది; అది బలవంతం పెట్టబడేది కాదు. లోబడడమనేది బలవంతులకే గాని బలహీనులకు సంబంధించింది కాదు. లోబడడం బాధ్యతను తప్పించుకొనడం కాదు.

(5) ఎఫెసీ. 5:21, 22లోను “లోబడియుండుడి” అనేది సైనిక సంబంధమైన పదం. “తర్ఫీదు కాలంలో” ప్రతివానిని లోబరచుకొనేలా సైన్యం డ్రిల్లు చేయిస్తుంది. అధికారం ప్రాముఖ్యమయ్యింది. మనం దేవునికి సంఘానికి, ప్రభుత్వానికి, చట్టానికి, సమాజానికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, వృద్ధులకు – అవును, అందరికి లోబడతాం. మనమందరం అధికారం క్రింద ఉన్నవారమే. సమాజం దీన్ని నేర్చుకున్నట్టయితే, మన పాఠశాలలు సహితం క్షేమంగా ఉంటాయి. లోబడడం లేకుండ, సైన్యం అనేది ఉండనేరదు.

## లోబడి ఉండటం మరియు వివాహం

గృహాన్ని ఆత్మ సంబంధమైన నడిపింపులో (సమాజాన్ని) పురుషుడు నడిపించేలా దేవుడు నియమించాడు. దేవుని విద్యా విధానమంతా ఒక్కమాటలో సంగ్రహం చేయవచ్చు: “పురుషుడు.” “తండ్రులారా మీ పిల్లలకు కోపము రేపక” (ఎఫెసీ. 6:4ఎ). తన యింటికి తండ్రి బాధ్యుడైయున్నాడు. వివాహంలో “ఓనర్ మాన్యూల్” (బైబిలు) వైపుకు త్రిప్పుదాం. జీవుల సృష్టికిని గృహ నిర్మాణానికి ఆదికాండం 1–3లో చదువు. దేవుడు తొలి మానవుని చేశాడు. ఎందుకో మనకు తెలియదు – కాని ఆయన అలా చేశాడు. పురుషునినుండి స్త్రీని చేశాడు. స్త్రీ పురుషులు ఆయనతో ఒక ప్రత్యేకమైన బాంధవ్యంలో జీవించాలని వారిని చేశాడు. స్త్రీ పురుషుని కొరకు చేయబడినట్టు, పురుషునిలోనుండి చేయబడినట్టు, స్త్రీని పురుషుని యొద్దకు తీసికొని వచ్చినట్టు, స్త్రీ పురుషునిచే నామకరణం చేయబడినట్టు, స్త్రీ పురుషుని ఉల్లసింపజేసినట్టు ఆదికాండం బయలుపరచుతోంది! స్త్రీపురుషులు యిద్దరు భూలోకమంతటిలో చాలా వ్యత్యాసమైన జీవులైయున్నారు. ఆ యిద్దరిని ఏకశరీరంగా చేయగలిగింది దేవుడే (ఆది. 2:24; మత్తయి 19:5)! లోబడడం లేకుండ వివాహము సఫలీకృతం కాదు (ఎఫెసీ. 5:22–33). సంఘం కొరకు చనిపోవడంలో ప్రభువు సంఘానికి లోబరచుకున్నాడు, శిరస్సుగా సంఘం ప్రభువుకు తన్ను తాను లోబరచుకొంది.

గృహస్థ జీవనానికి భర్తలు తమ్మును తాము లోబరచుకొంటారు; ఈ లోబరచుకొనడానికి భార్యలు యిష్టపూర్వకంగా లోబరచుకొంటారు; వివాహము ఉభయులు లోబరచుకొనడంతో కూడినదైయుంది. స్త్రీ పురుషులు ఒకరికొరకు ఒకరు చేయబడి ఉన్నారు. వైరైయున్న దానికంటె వారు యిరువురు కలసి ఉంటేనే క్షేమంగా ఉంటారు. పురుషులతో పురుషులు, స్త్రీలతో స్త్రీలు వైపరీత్యమైయుంటుంది.

మానాన్న నాతో, "నీకంటె ఎక్కువగా ఉన్న అమ్మాయిని వివాహం చేసుకో" అని చెప్పాడు. అలాగే నేను చేసాను. నా భార్య హెలెన్ నా కంటె ఉన్నతురాలు. నా దగ్గర ఆమెకంటె, ఆమె దగ్గరే నేను ఎక్కువ నేర్చుకున్నాను. నేను నా ఒంటరితనాన్ని ఆమెకు నా జీవితాన్ని, సర్వస్వాన్ని ఇవ్వడానికి వదిలేసాను. ఎవరైనా తమ భార్యలకు ఉన్నతస్థానం ఇవ్వకపోతే వారి పట్లనేను జాలిపడతాను. మనం స్త్రీ నుంచి ఎంతో అధికంగా ఆపేక్షిస్తాం. గొప్ప దంపతులు ఒకరి కోసం ఒకరు సంతోషంగా లోబడతారు. హెలెన్ నా పేరును స్వీకరించి నా పిల్లలకు జన్మనిచ్చింది. కాని అందుకు నేను బాధ్యుడిని, నేను ఆమె కోసం, నా కుటుంబం కోసం చనిపోడానికైనా సిద్ధం. నేను ఆధ్యాత్మికతతో వర్తిస్తాను. నేను నా కుటుంబానికి పెద్దను. క్రీస్తు సంఘాన్ని ప్రేమించినట్టు నేను నా భార్యను, కుటుంబాన్ని ప్రేమించాలి. ఎవ్వరైనా ఇతరులను ప్రేమించి వాళ్ళకు సేవ చేయాలన్న భావం పెంపొందించుకోక పోయినంతవరకు వాళ్లకు స్వేచ్ఛ అనేది ఉండదు.

## లోబడి ఉండటం మరియు ఆనందం

క్రీస్తులో ఉన్నదేదీ గొప్పయని లోకం అనుకోదు. "తన యెదుట ఉంచబడిన ఆనందం కొరకై (ఆయన) అవమానమును నిర్లక్ష్యపెట్టి సిలువను సహించి" (హెబ్రీ. 12:2ఎ). ఆనందము మరియు సిలువయా? ఆనందము, లోబడడమా? మిషినెరీలు ఎలా అంత ఆనందంగా ఉండగలరు? అవసరతలో ఉన్నవారికి పరిచర్య చేస్తూ, బాధింపబడిన తమ జంటలోని సహవాసితో సంవత్సరాలు తరబడి సేవ చేస్తుండేవారు ఎలా ఆనందంగా ఉండగలరు? లోబడియుండడం వలననే! ఆ బాంధవ్యానికి నీవు సంపూర్ణంగా కట్టుబడి యుండకపోతే, దాన్ని నీవు లయపరచుతావు. లోబడినవారే ఆనందంగా జీవించగలరు. "భార్యచే బాధింపబడిన భర్త సంతోషంగా" ఉన్నట్టు నీవు ఎన్నడు కానలేవు. "భార్యను బాధించేవాడు సంతోషంగా" ఉన్నట్టును నీవు ఎన్నడు చూడలేవు. లోబడి జీవించండి!

## వచ్చి, నాతో నడువుము.

"క్రీస్తునందలి భయముతో ఒకనికొకడు లోబడియుండుడి" (ఎఫెసీ. 5:21).

---

సూచనలు

[1]Michael P. Green, ed., *Illustrations for Biblical Preaching* (Grand Rapids, Mich.: Baker Book House, 1989), 341. [2]Quoted in Frank S. Mead, ed. and comp., *The Encyclopedia of Religious Quotations* (Old Tappan, N.J.: Spire Books, Fleming H. Revell Co., 1965), 106.